## కాసాల హత్యకేసులో మృతుని గుర్తింపు

-పోలీసుల అదుపులో నిందితుడు

**హత్నూర, జూన్ 27, ప్రభాతవార్త:**
హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసాల గ్రామ శివారులో హత్యకుగురైన వ్యక్తిని గుర్తించడం తోపాటు, హత్యకు పాల్పడిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. కాసాల గ్రామ శివారులోని ఇప్పలకుంటలో కాలిన మృతదేహాన్ని బుధవారం పోలీసులు కనుగొన్నారు. హత్యకు గురైన యువకుడు కాసాల గ్రామానికి చెందిన ఎరుకల శ్రీనుగా గుర్తించినట్లు హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. హత్యకు పాల్పడిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మృతుడు ఒక కేసుకు సంబంధించి కోర్టుకు హాజరు కావడానికి వచ్చి, దౌల్తాబాద్‌లోని అతని స్నేహితునితో కలిసి మద్యం సేవిస్తుండగా, ఇద్దరి మధ్యన మాటా మాటా పెరిగి, ఎరుకలి కృష్ణ హత్యకు దారి తీసినట్టు తెలిసింది. ఆధారాలు చెరిపేసేందుకు పెట్రోల్ పోసి నిప్పు అంటించినట్లు తెలిసింది. పోలీసులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**జహీరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:**
రోడ్డుప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం రాత్రి 2 గంటల ప్రాంతంలో జాతీయ రహదారి మాడ్గి గ్రామ శివారులో చోటు చేసుకుంది. చిరాగ్‌పల్లి ఎస్ఐ కె.రాజేందర్‌రెడ్డి కథనంప్రకారం, ఇందుకు సంబంధించి పూర్తివివరాలు ఇలా ఉన్నాయి.. జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి (35-40 సంవత్సరాల వయసు) అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. కర్ణాటకలోని బీదర్ కంట్రోల్ అధికారులు సమాచారం మేరకు బీట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ మహేష్, హోమ్‌గార్డు శ్రీశైలంలు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి, శవాన్ని మార్చురీలో భద్రపర్చడం జరిగిం దన్నారు. మృతుడు నీలం రంగు ప్యాంటు, నలుపురంగు టీషర్టు ధరించి ఉన్నాడని, నడుముకు మొలదారం ఉందని గుర్తుచేశారు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ఆషాఢ ఉత్సవాలకు ఎంపికి ఆహ్వానం

**మర్కుక్, జూన్ 27, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శ్రీపాండురంగ ఆశ్రమంలో జరిగే ఆషాఢ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఉమ్మడిమెదక్‌జిల్లా ఎంపి రఘునందన్ రావును శనివారం హైద్రాబాద్‌లో ఆశ్రమ నిర్వాహకులు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రాజు, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



ఎంపి రఘునందన్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు

## పాముల తాండగా మారిన తోల్యా తాండ

-భయాందోళనలో తండావాసులు
-పట్టించుకోని పాలకులు, అధికారులు



తోల్యా తాండలో విషసర్పాలు సంచరిస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
ఒక విషసర్పం కనిపిస్తేనే భయంతో అల్లాడిపోయే జనం పదుల సంఖ్యలో పాములు సంచరిస్తే ఆ తాండావాసుల పరిస్థితి ఎలాంటి దయనీయస్థితిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పరిశుభ్రతపై, అభివృద్ధిపై నిత్యం వల్లెవేసే అధికారులు, పాలకులకు ఆతాండాలో నెలకొన్న అపరిశుభ్రతపై పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని జమ్లానాయక్ తాండ పంచాయతీ పరిధిలోని తోల్యా తండాలో మురుగు కాల్వలు అధ్వానంగా అపరిశుభ్రంగా మారాయి. మురుగునీరు కాల్వలగుండా ముందుకు పారలేక అక్కడే నిల్వ ఉండడంతో ముక్కుపుటాలదిరే దుర్వాసనతోపాటు చెత్తాచెదారం పేరుకు పోవడంతో విషసర్పాలు, దోమలు పేరుకుపోతున్నాయి. విషసర్పాలు కాల్వల నుంచి రోడ్డుపైకి చేరుకుని స్వైరవిహారం చేస్తుండటంతో తాండావాసులు విషసర్పాలను చూసి భయాందోళనకు లోనవుతూ నిద్రలు లేనిరోజులు గడపాల్సి వస్తోందని భయాందోళన చెందుతున్నారు. గత ఏడాది తాండకు చెందిన బాలుడు విషసర్పం కాటుతో మృతిచెంది ఆ కుటుంబంతో విషాదం నింపాడు. తాండాలో విషసర్పాలు స్వైర విహారం చేస్తున్నా పాలకులకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని, అధికారులు వెంటనే స్పందించి తాండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాండా వాసులు వినతి చేస్తున్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్‌లపై చర్యలు తీసుకోండి..

-ఎమ్మెల్యే రోహిత్‌రావుకు బాధితుల వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

**రామాయంపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణంలోని 1597 సర్వే నెంబర్లో బీడీ కార్మికులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాలకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీడీ కార్మికులు, ముదిరాజ్‌సంఘం నాయకులు, యాదవసంఘం నాయకులు ఎమ్మెల్యే రోహిత్‌రావుకు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం ఆయన రామాయంపేటకు వచ్చిన సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామని ప్రకటించడంతో అప్పట్లో శీలం సిద్ధారెడ్డి వద్ద రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి పట్టాలు పొందడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వానికి ఇచ్చిన భూమిని రికార్డుల నుండి తొలగించకపోవడంతో సిద్ధారెడ్డితోపాటు అతని కుమారుడు శీలం సుభాష్‌రెడ్డి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ వారి నుండి లక్షలాది రూపాయలు తీసుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని వారు ఎమ్మెల్యేకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతే కాకుండా పెద్దమ్మ మల్లికార్జున దేవాలయాలకు అమ్మిన భూమిపై కూడా తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని బాధితులు ఎమ్మెల్యేను కోరారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం రూ.48.48లక్షలు



ఏడుపాయల హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
ఏడుపాయల హుండీ ఆదాయం 48లక్షల 48వేల 340రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. ఏడుపాయల్లోని గోకుల్‌షెడ్‌లో ఈలెక్కింపు కొనసాగింది. 60రోజులకు గాను ఉండే లెక్కింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏడుపాయల సిబ్బంది సూర్య శ్రీనివాస్ శ్యామ్, ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, బత్తిని రాజు, వరుణాచారి, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపు సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, పోలీసుసిబ్బందితో తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఆయిల్‌ఫాం తోటను పరిశీలించిన మంత్రులు

**కోహెడ, జూన్ 27, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సముద్రాలగ్రామంలో వీరెల్లి కొమురరెడ్డి 11 ఎకరాల విస్తీర్ణంలో మూడున్నర యేళ్ల నుంచి సాగుచేస్తున్న ఆయిల్‌ఫామ్ తోటను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అర్‌అండ్‌బిశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు శుక్రవారం పరిశీలించారు. ఆయిల్‌ఫామ్ సాగు విధానం మంత్రులు అడిగి తెలుసుకున్నారు. 15 టన్నుల ఆయిల్‌ఫామ్ గెలలు కటింగ్ చేసి దాదాపు లక్ష 15వేల లాభం ఆర్జించినట్లు రైతు మంత్రులకు వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఈసందర్భంగా మంత్రులు రైతును అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, వ్యవసాయ అధికారి రాధిక, ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు

**హుస్నాబాద్ టౌన్, జూన్ 27, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ లకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో పాటు అభివాదం చేస్తూ సంతోషంగా ఘనంగా స్వాగతం పలికారు. హుస్నాబాద్‌కు చేరుకున్న మంత్రులు ముందుగా పట్టణ కేంద్రం లో రూ.11.50లక్షలతో నిర్మించిన 50పడకల నూతన మాతాశిశు ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు అదే ప్రాంగణంలో రూ.82కోట్లతో మరో 150పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణానికి వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రులతో కలసి నిర్మించిన మాతాశిశు ఆసుపత్రిలోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను, ఐసియు, ఓపి బ్లాక్, పోస్టనేటల్ వార్డు, ఫార్మసీ, ల్యాబ్, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. అనంతరం హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు ఉన్న రెండువరుసల రహదారిని నాలుగువరుసల రహదారిగా అభివృద్ధి చేసేందుకు రూ.77.20 కోట్లతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రాంమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లి ఖార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్యతో పాటు జిల్లా అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.



మాతాశిశు ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రులు

## అల్లాదుర్గం అభివృద్ధికి ఆమడ దూరం..

ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారే సరిగ్గాలేని వైనం..!



అల్లాదుర్గం ప్రభుత్వ కార్యాలయాలకు మట్టి రోడ్డు కూడా సరిగ్గాలేని దృశ్యం

**అల్లాదుర్గం. జూన్ 27, ప్రభాతవార్త:**
మండల ప్రభుత్వ ముఖ్య కార్యాలయాలకు వెళ్లే దారేది అంటూ వచ్చీపోయేవారు అడుగుతున్న వైనం ఇది. అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయం, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, పశువైద్య కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి. ఇవి నిర్మించి 20 ఏళ్లు గడుస్తున్నా అద్దెభవనాల్లోనఉన్నట్లు చాలీచాలని దారులతో కనీససౌకర్యాలు కూడా లేక సతమతమవుతున్నా మని ఉద్యోగులు, వివిధ అవసరాల నిమిత్తం వచ్చీ పోయే మండల వాసులు అంటున్నారు. ఈ కార్యాలయాలకు అవసర నిమిత్తం వచ్చే ప్రజలకు దారి తెలియక ఇబ్బందులకు గురవుతున్న వారు కొందరైతే, వారి వారి వాహనాలపై వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో, ఇరకాటంగా ఉండటంతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వారు వాపోయారు. ఒక కారు వస్తే ఇంకో కారు వెళ్లలేని పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు జిల్లాస్థాయి ఉన్నతాధికారులు వచ్చే దారే సరిగ్గా లేకపోతే ప్రజాపాలన ఎలా కొనసాగుతుందని అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లాదుర్గం మండల ప్రభుత్వ కార్యాలయాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, కార్యాలయ అవరణంలో పట్టుమని పదికార్లు పట్టే స్థలం లేక పోవడం ప్రజాపాలకుల అలసత్వమో.. అధికారుల నిర్లక్ష్యమో.. తెలియదు కాని కార్యాలయాలకు వచ్చీ పోయే దారి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు వారన్నారు. ప్రభుత్వ కార్యలయం సూచిక బోర్డు నైనా రోడ్డు పక్కన ఏర్పాటు చేయాలంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా పాలకులు, నాయకులు స్పందించి ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వనకార్యాలయాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి కనీస సౌకర్యాలను సమకుర్చాలని మండల వాసులు కోరుతున్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు..

-ప్రతి శుక్రవారం జిల్లాలో ఫ్రైడే డ్రై డే
-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**పెద్దశంకరంపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
జిల్లాలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరుచేసి పక్కాగృహాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట మండలంలోని కమలాపూర్‌గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఇంటినిర్మాణ పనులను పరిశీలించడంతోపాటు గ్రామంలో విస్తృతంగా పర్యటించి పరిసరాలను ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా సంబంధిత మండల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 9000 ఇందిరమ్మ గృహాలు మంజూరుచేయడం జరిగిందని, అందులో 4500 గృహాలు గ్రౌండ్‌చేయడం జరిగిందని, కొన్ని ఇళ్లు పిల్లర్‌స్థాయిలో ఉన్నాయని, మిగతా లబ్దిదారులందరూ తొందర్లోనే ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి పంపిన వారంరోజుల్లోనే లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో లక్షరూపాయలు జమచేయడం జరుగుతుందన్నారు. ఇళ్లు నిర్మించుకున్న వారికి విడతల వారీగా డబ్బులు వారి ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. ఇళ్లనిర్మాణంచేపట్టే లబ్దిదారులు 400నుండి 500ఎస్ఎఫ్‌టి లోపలే నిర్మించుకోవాలని అనుకున్న రేటులో ఐదులక్షల రూపాయలతో ఇల్లు పూర్తవుతుందన్నారు. గ్రామంలో తిరుగుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సీజనల్‌వ్యాధుల నివారణకు అంకిత భావంతో కృషిచేయాలని అన్నారు. సీజనల్‌వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని జనావాసాల మధ్య ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని వ్యాధుల పరిస్థితులపై రోజువారీగా నివేదికలు తెప్పించుకొని పర్యవేక్షణ జరపాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలో ఈసంవత్సరం నూతనంగా 5వేలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం మౌలికవసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో షాకిర్ అలీ, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, నాయకులు కుంట్ల రాములు, శ్రీనివాస్‌గౌడ్, కుంట్ల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు



ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న మంత్రులు

**నంగునూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల పరిధిలోని నర్మెటలో నిర్మిస్తున్న ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అర్‌అండ్‌బిశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదార రాజనర్సింహా, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు శుక్రవారం సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫామ్ తయారీ విధానాన్ని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్ రైతులకు చేరువ అయ్యేలా ఫ్యాక్టరీని త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తదితరులు ఉన్నారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకుడు

**గజ్వేల్, జూన్ 27, ప్రభాతవార్త:**
గజ్వేల్ కాంగ్రెస్‌పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నా గుర్తింపులేదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పంజాల రాజుగౌడ్ అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో బిజెపిపార్టీలో చేరారు. ఈసందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశానని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు సరైనగుర్తింపు, సముచితస్థానం లేకపోవడంతో బిజెపిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నత్తి శివకుమార్, నాగుముదిరాజ్, భాస్కర్‌రెడ్డి, నాయిని సందీప్, మాడ్గురి నర్సింహా, బారు అరవింద్, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి ప్రసాద్, తలారి రాజు, పంజాల శివకుమార్‌గౌడ్, గడియారం రాజేశ్వర్‌చారి పాల్గొన్నారు.



రాజుగౌడ్‌కు కండువా కప్పుతున్న ఎంపి రఘునందన్‌రావు

## రేషన్ బియ్యం పట్టుకున్న అధికారులు

-580 బస్తాల బియ్యం స్వాధీనం, రెండు లారీలు సీజ్
-విజిలెన్స్ అడిషనల్ ఎస్పి ప్రభాకర్, డిఎస్పి వెంకటేశ్వర్లు



గోదాంలో రేషన్ బియ్యం పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పి ప్రభాకర్

**గజ్వేల్, జూన్ 27, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముట్రాజ్‌పల్లి సివిల్ సప్లయ్ గోదాంకు తరలివస్తున్న 580 బస్తాల రిసైక్లింగ్ పిడిఎఫ్ బియ్యంను హైద్రాబాద్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. హైద్రాబాద్ టాస్క్‌ఫోర్స్ అడిషనల్ ఎస్పి ప్రభాకర్, జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లికి చెందిన హనుమాన్ రైస్‌మిల్‌కు కేటాయించిన ధాన్యానికి బదులుగా రిసైక్లింగ్ చేసిన బియ్యాన్ని గజ్వేల్‌కు పంపిస్తున్నట్లు పక్కా సమాచారంతో రెండు లారీలను పట్టుకొని పరిశీలించగా, హనుమాన్ రైస్‌మిల్‌కు కేటాయించిన బస్తాలు కాకుండా ఇతర రైస్‌మిల్లులకు సంబంధించిన బస్తాలు ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఒక్కో లారీలో సుమారు 290 బస్తాల బియ్యం ఉన్నట్లు తెలిపారు. హనుమాన్ రైస్‌మిల్‌కు కేటాయించిన బస్తాలలో వచ్చిన కూడా వాటిపై అనుమానం వ్యక్తం చేస్తూ శాంపిల్స్ తీసుకున్నారు. గత రెండు రోజులుగా హనుమాన్ మిల్ నుండి గజ్వేల్ సివిల్ సప్లయ్ గోదాంకు వచ్చిన వాటిని కూడా అధికారులు పరిశీలించి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు హనుమాన్ రైస్‌మిల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. వారివెంట ఎఫ్‌సి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఇన్‌స్పెక్టర్ పాండరి, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సాంబ శివరావు, జంగయ్య, సివిల్ సప్లయ్ విజిలెన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడిని విమర్శించే స్థాయి కవితకు లేదు

### -టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** భారతదేశంలోనే పరిపాలనా దక్షుడిగా పేరుగాంచిన చంద్రబాబు నాయుడిపై విమర్శ చేసే స్థాయి కవితకు లేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కాంతో తీహార్ జైలులో ఉండి వచ్చి, తెలంగాణ పరువు తీసిన కవిత బనకచర్లపై రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశ్యంతో చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయటం హాస్యస్పదంగా ఉందన్నారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయటం లేదని కవిత విమర్శ చేయటం సరికాదని, కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కూడా ఫిర్యాదు చేశారని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో పాటు న్యాయస్థానాలు కూడా న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడికి పక్షపాతం ఉంటే అసలు తెలంగాణానే వచ్చేది కాదని, చంద్రబాబు నాయుడికి రెండు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్ల వంటివని స్పష్టం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ వస్తే బీఆర్ఎస్‌కు మనుగడ లేదని భయంతో చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడిపై అర్థంలేని విమర్శలు మానుకుని, కాళేశ్వరం అక్రమాలపై, కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్‌లపై కవిత నోరు విప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్, శ్యాంసుందర్, అనిల్‌కురుమ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులు వేగవంతం పూర్తి చేయాలి



హిందూ స్మశాన వాటికను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ముషీరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** బాగ్ అంబర్‌పేట్ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక కార్పోరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి మరియు అధికారులతో కలసి స్మశాన వాటికలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంత్యక్రియలకు వచ్చే ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు తప్పకుండా అందుబాటులో ఉండాలని, చేపట్టిన పనులు వేగవంతం పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి ఇంజనీర్ ప్రశాంతి, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, ఇతర బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీరాములోరి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా కళ్యాణ ఉత్సవం



స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 27, ప్రభాతవార్త**

శ్రీరాములోరి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సీతరాముల వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కుటుంబంతో సహా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రాహ్మణుల సూచనలతో రాముల వారి కల్యాణంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

## కోర్సులు పూర్తైన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వాలి

### -బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్



బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్‌తో విక్రంగౌడ్, కల్కుచర్ల శ్రీనివాస్, లింగంగౌడ్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:**

కోర్సులు పూర్తైనా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆపిన కాలేజీ యాజమాన్యల పై చర్యలు తీసుకుని వారికి సర్టిఫికేట్‌లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్ బిసి సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్‌ను కోరారు. ఈమేరకు శుక్రవారం తమ ప్రతినిధి బృందంతో కలిసి పలుఅంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో, కళాశాల యాజమాన్యాలు కోర్సులు పూర్తి చేసిన తర్వాత కూడా అసలు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు వెళ్లాలనుకున్నా, ఉద్యోగాలకు వెళ్లాలనుకున్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా చూడడమే ఫీజు రీయింబర్స్‌మెంట్ల లక్ష్యమని ఇక్కడ, విద్యార్థికి కళాశాల ఫీజుతో ఎటువంటి సంబంధం లేదని అయినప్పటికీ కాలేజీలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయన్నారు. కావున ప్రభుత్వం స్పందించి సర్టిఫికెట్లు జారీ చేయాలని అండగా నిలిచి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. కార్య క్రమంలో బీసీ సంఘం కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంఘము కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పాల్గొన్నారు.



కాటేదాన్ హనుమాన్ దేవాలయం నుంచి లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డ్‌లోని పూరి జగన్నాథ్ ఆలయం వరకు సాగిన జగన్నాథ్ రథయాత్రలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు

# బోరబండలో బిజెపి నేతల బస్తీ బాట

**యూసుఫ్‌గూడ, జూన్ 27, ప్రభాతవార్త:**

బోరబండలో బీజేపి బస్తీ బాట నిర్వహించారు. స్థానిక సమస్యలపై సమగ్ర సమీక్షతో ప్రజలతో నేరుగా కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోరబండ సైట్ 3 వీకర్ సెక్షన్‌లో బీజేపి డివిజన్ అధ్యక్షులు కొత్త వెంకటేష్ ఆధ్వర్యంలో బస్తీ బాట నిర్వహించారు. ప్రధాన సమస్యలుగా ఉర్దు స్కూల్ ఎదురుగా డ్రైనేజి పనులు ఆగిపోవడంతో స్థానికంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నాట్కో స్కూల్ వద్ద డ్రైనేజి పొంగడంతో దుర్వాసనతో స్కూల్‌కు వచ్చే వారికి ఇబ్బందిగా తయారయింది. సైట్ 3లోని స్మశాన వాటికలో ప్రహరి గోడ కూలిపోవడం అవసరమయిన సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరబండ నుంచి మాదాపూర్‌కు వెళ్ళి రహదారిని కొందరు రియల్‌టర్లు మూసిపోవడంతో గత 30ఏళ్ళుగా ప్రజలు వినియోగిస్తున్న దారిని అక్రమంలా మూసివేయడం వలన పనులకు వెళ్ళే వారికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఆ రహదారిని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు స్థానిక ఓనర్‌తో మాట్లాడి రహదారిని అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. అదేవిధంగా అంగడి బడి కేంద్రంలో పిల్లలకు మంచి పోషక ఆహారం అందించే వంటశాల అవసరమని వెంటనే అక్కడ ఏర్పాటు



బోరబండలో బస్తీ బాటలో భాగంగా పాదయాత్ర చేస్తున్న హైదరాబాద్ బీజేపి సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి.

చేయాలన్నారు. ఎన్ఆర్ఆర్‌పురం కాలనీలోని సీతా రామాంజనేయ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. బోరబండ బస్టాండు వద్ద శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సికింద్రాబాదు ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిధులతో పవర్‌బోర్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కొలను సత్యనారాయణ, అట్లూరి రామకృష్ణ, షర్మిల జాదవ్, కృష్ణమోహన్, టి.కృష్ణ, సతీచారి, అనూప్, మన్మథ, శ్రీనివాస్, చంద్రశేఖర్, వినోద్, మల్లేష్, విజయలక్ష్మి, ధనలక్ష్మి, కృష్ణ, సుబ్బారాజు, శంకర్, చరణ్‌రెడ్డి, గంజి భాస్కర్, విజయ్, శివ, బోస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్‌ల బిల్లు ఆమోదించకపోతే రాష్ట్ర బంద్ : జాజుల

**సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ జులై 21వ తేదీలోగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల బిల్లుకు అమోదం చేయకపోతే రాష్ట్ర బంద్‌తోపాటు జాతీయ రహదారులను బంద్ చేస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు జనాభా దామాషా ప్రకారం చట్టబద్ధంగా రిజర్వేషన్‌లు సాధించడం కోసమే తమ పోరాటమని చెప్పారు. బిజెపి దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని, అగ్రవర్ణాలకు రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెపుతున్నదే తప్పా బిసి రిజర్వేషన్‌ల బిల్లుకు మాత్రం అమోదం తెలపడం లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుతం బిసిలకు ఉన్న రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గించి తీరని అన్యాయం చేసిందన్నారు. బిసి మేధావుల ఫోరం ఛైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తక్షణమే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్ళి బిసిల 42 శాతం రిజర్వేషన్‌ల చట్టబద్ధత కోసం



అభివాదం చేస్తున్న బిసి నేతలు. చిత్రంలో శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు, బాలరాజ్‌గౌడ్ తదితరులు

కేంద్రంపై వత్తిడి చేసి 9వ షెడ్యూల్డ్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి పోలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్ ,బిసి నాయకులు పడికిలి రాజు, అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టి కోలా జనార్ధన్, విజయ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో పోటీకీ తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ సై

### -పార్టీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త**

రాష్ట్రంలో త్వరలో జరగా పోతున్న స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామపంచాయతీ ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ వెల్లడించారు యువత రాజకీయాలలోకి వస్తేనే అవినీతి లేని ప్రభుత్వం సాధ్యమైతుందని స్థానిక సంస్థలలో టికెట్లు కేటాయింపులలో యువతకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శుక్రవారం ప్రజారాజ్యం పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలు 5817 ఎంపీటీసీలు 539 జడ్పిటిసిల స్థానాలకు ఇతర పార్టీలకు ధీటుగా పోటీ చేస్తుందని చెప్పారు. అలాగే హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా పోటీ చేస్తుందని తెల్చి చెప్పారు. రానున్న రోజులలో పార్టీని బలోపేతం చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి వాటిని బలోపేతం చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా రాష్ట్రంలోనికి యువతను ముందుకు తీసుకురావడమే



ప్రజారాజ్యం పార్టీ కార్యవర్గ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ఏకైక లక్ష్యయమని ఆయన పేర్కొన్నారు. అవినీతి లేని రాష్ట్రంగా డ్రగ్స్, గంజాయి లేని రాష్ట్రంగా యువతను ముందుకు నడిపించడమే ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ రావు, జైపాల్, సంగారెడ్డి కిషన్, సంగారెడ్డి బి ఏ పాల్, సిద్దిపేట్ రవి, గజ్వేల్ మార్క్ స్టీవెన్, వాసాలమర్రి నరసింహులు, రాబర్ట్ సీమోను ఉదయ్ కుమార్, అబ్రహం, రాంపల్లి శ్రీనివాస్, బొటుమంచి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్‌లో సీవరేజ్ పైప్‌లైన్ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు

### -కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తి లో నూతన సివరేజి పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డివిజన్‌లో ప్రారంభమైన పనుల పురోగతిని శుక్రవారం పరిశీలలించారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో పనులను ఒక్కొక్కటిగా ప్రారంభం అవుతున్నాయని, అరుంధతి నగర్ బస్తి నూతన సివరేజీ పైప్ లైన్ ఏర్పాట్లను వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణ మోహన్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. మరో ఇరవై రోజుల్లో జరగనున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మొదలుపెట్టే పనులను బోనాల పండుగ లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చాలా ఏళ్లగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న ఈ బస్తీ వాసుల కోరిక



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

మేరకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకే నూతన పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, రాజు, ఎం.ఉమేష్, సత్తి రెడ్డి, ఆకుల సురేందర్, ఆనంద్ రావు, నర్సింహ, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, సంధ్యా రాణి, పూర్ణ మరియు బస్తి వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీల నియమాకం

**అత్తాపూర్ జూన్ 27 ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ప్రతి బస్తి నుండి మాదిగలను పెద్ద ఎత్తున పాల్గొనేల కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ప్రేమావతి పేట్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ ,నాన్నగారి రాంచేందర్ మాదిగ ఆధ్వర్యంలో జై భీమ్ జై రామ్ సంఘం భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదగిరి మాదిగ హాజరై మాట్లాడారు. మాదిగలమని చెప్పుకునేందుకు బాద పడ్డ స్థాయి నుండి మాదిగలమని చెప్పుకొనే గొప్ప స్థాయికి రావడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమేనన్నారు. ముప్పైఏండ్ల పోరాటంలో అనేక రకాల ఇబ్బందులు, అణచివేతలు, నిర్బంధాలు, అరెస్టులు, జైలు జీవితాలు భరించి జాతికి న్యాయం కోసం అలుపెరుగని పోరాటంతో అంటరాని మాదిగ జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన చరిత్ర మంద కృష్ణ మాదిగ అన్నగారిదేనన్నారు. ఎమ్మార్పీఎస్ ప్రేమావతి పేట్ గ్రామ అధ్యక్షులుగా ఎడ్లకాడి చంద్ర శేకర్



మాదిగ, ప్రధాన కార్యదర్శి గా గోల్కొండ శ్రీహరి మాదిగ, ఉపాధ్యక్షులుగా కాసారం మహేష్ మాదిగ, మంగలారం బాబురావు మాదిగ, కోశాధికారిగా కవ్వగూడెం గౌతమ్ మాదిగ, ఆర్గనైజర్ గా కవ్వగూడెం జనార్దన్ మాదిగ, జాయింట్ సెక్రటరీలుగా జి.అక్షయ్ మాదిగ, ఎ.సూర్య అంకిత్ మాదిగ, మెంబెర్స్ గా గోల్కొండ ద్వారకేష్ మాదిగ, బండారి వికాస్ మాదిగ, దాసరి ప్రేమ్ సాగర్ మాదిగ, గొల్లపల్లి అనిరుద్ మాదిగ, ఎరుకలి నర్సింగ్ రావు మాదిగ, గడ్డం హరి మాదిగ లను నియమించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ మాదిగ , ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం మాదిగ ,గోల్కొండ లేవి రాజ్ మాదిగ, బి.ఆర్.సుమన్ మాదిగ, ఆగపల్లి నర్సింహ మాదిగ, గడ్డం చింటు మాదిగ, ఎడ్లకాడి అనిల్ మాదిగ, టి.మోజెస్ మాదిగ, తదితరులు ఉన్నారు.

## బంగారమంటూ నమ్మించి మోసగించిన ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్, జూన్27, ప్రభాతవార్త:**

కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇత్తడిని తీసుకవచ్చి బంగారం అంటూ ఓ వైద్యురాలిని మోసానికి పాల్పడిన ముగ్గురు నిందితులను శుక్రవారం అరెస్ట్ చేశారు. ఉత్తం ప్రదేశ్‌కు చెందిన దేవేందర్‌కుమార్ (65), రవి (30), నాగాపూర్‌కు చెందిన గంకుబాయి (45)లను అదుపులోకి తీసుకున్నారు. సీసీకెమెరాల ఆధారంగా వారిని పట్టుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు..

# ప్రభుత్వం జారీ చేసిన 938 జీవోను అమలు చేయాలి

### -ఆర్టీసి బస్‌భవన్ ఎదుట తొలగింపబడ్డ ఉద్యోగులు ఆందోళన

**చిక్కడపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:** ఆర్టీసి ఎండి సజ్జన్నార్ కార్మికులకు న్యాయం చేయకపోగా ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తొలగింపబడ్డ ఉద్యోగులు ఆరోపించారు. ఆర్టీసిలో పలు కారణాలతో సస్పెండ్ చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్ బస్‌భవన్ ఎదుట పెద్దఎత్తున ధర్నాకు దిగారు. ఆర్టీసీ నుంచి రిమూవల్ అయిన ఉద్యోగులు సంస్థ ఎండి ని కలవడానికి ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ కు శుక్రవారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. అప్పటికే పెద్ద ఎత్తున మొహరించిన పోలీసులు..ఉద్యోగులను అడ్డుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 938ని అందజేయడానికి వెళ్తున్నామని పోలీసులు చెప్పడంతోవారు అయిదుగురు మాత్రమే అనుమతించారు. ఎండి లేకపోవడంతో జీవో కాపీని ఎండి పీ ఏ కు అందజేశారు. ఈ సందర్భంగా రిమూవల్ అయిన ఉద్యోగులు రాజేందర్, ప్రసాద్ రావు, భాగేశ్వర్, గంగాధర్, రమేష్ యాదవ్ తదితరులు మాట్లాడారు..చిన్న చిన్న కారణాలవల్ల తమను ఉద్యోగం నుంచి తొలగించారని, ఉద్యోగాలు లేకపోవడంతో తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జీవో జారీ చేసిందని వారు తెలిపారు. 60 రోజులు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అందులో స్పష్టంగా ఉందన్నారు. కానీ యాజమాన్యం మాత్రం తమని తిరిగి విధుల్లోకి తీసుకో



ఆర్టీసిబస్‌భవన్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న సస్పెండ్ అయిన ఉద్యోగులు

లేదని తెలిపారు. గతంలో ఎండి సజ్జనార్ కలవడానికి మూడుసార్లు వచ్చిన ఆయన కలవలేదని చెప్పారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎండికి స్వయంగా చెప్పినా కూడా తమని విధుల్లోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాల కోసం ప్రజాభవన్, బస్సు భవన్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా తమ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఎండి సజ్జనార్ తమపై కక్ష కట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. .ప్రభుత్వం వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 938 జీవోను అమలు చేయాలని లేదా సజ్జన్నార్‌ను విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను ఆర్టీసి ఎండి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దాదాపు 500 నుంచి 1000 మంది వరకు ఉన్న తమను విధుల్లోకి తీసుకోకపోవడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు.

## గ్రేవ్‌యార్డుకు అదనంగా రెండు ఎకరాలు కేటాయించాలి



హెచ్ఎఫ్ నగర్‌లోని ముస్లిం గ్రేవియార్డు వద్ద అదనంగా స్థలం కేటాయించాలంటూ నినాదాలు చేస్తున్న ముస్లిం సోదరులు.

**యూసుఫ్‌గూడ, జూన్ 27, ప్రభాతవార్త:**

రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్ ముస్లింల గ్రేవియార్డు వద్ద పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు సంఘీభావం తెలుపుతూ గ్రేవియార్డుకు అదనంగా రెండు ఎకరాలలో స్థలం కేటాయించాలంటూ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుత సమాధుల స్థలం రెండు ఎకరాలలో ఉండగా అది పూర్తిగా నిండిపోయింది. ఈప్రాంతంలో దాదాపు 7నుంచి 8లక్షల జనాభా ఉండగా గత 60 సంవత్సరాలలో సుమారు 1500ల మంది మృత దేహాలకు మాత్రమే సరిపడింది. ప్రస్తుతం ఆ స్థలం సరిపోక పోవడంతో దగ్గరలోనే దాదాపు 9ఎకరాల వరకు ప్రభుత్వ స్థలం ఉందని అందులో నుంచి 2ఎకరాల వరకు మైనార్టీలకు సమాధుల కోసం స్థలం కేటాయించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ సమస్యపై స్పందించి ఆ స్థలం కేటాయించేంత వరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. గతంలో దివంగత ఎమ్మెల్యే పి జనార్ధన్‌రెడ్డి ఈ ప్రాంత వాసుల కోసం స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మరో స్థలం కేటాయించేందుకు జూబ్లిహిల్స్ శాసన సభ్యులుగా మాగంటి గోపినాథ్ తమకు హామీ ఇచ్చారని అయితే ఆయన అకాలమరణంతో పెండింగ్ పడిందని అన్నారు. రాబోయే రోజుల్లో ఎవ్వరు రాజకీయంగా శాసన సభ్యులుగా పోటీ చేసిన తమకిచ్చిన హామీలను నెరవేర్చే వాళ్ళకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐసిసి కోఆర్డినేటర్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యుఎస్ఏ వైస్ ప్రెసిడెంట్ నౌమాన్ మహమ్మద్, అధ్యక్షులు సయ్యద్ మిన్‌హాజ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మహ్మద్ అజాజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అక్తార్, సమాది స్థలాధిపతి అబ్దుల్ మన్నన్, ఘులమ్ అజీం ఉద్దీన్, మహ్మద్ హాఫీజ్, యువ నాయకులు ఇర్ఫాన్, జకిర్రియా అఫ్జాల్, జాఫర్, అజహర్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి

### - ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కర్ణకుమార్




రంగారెడ్డి కోర్టులో వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న రంగారెడ్డి జిల్లా డిస్టిక్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కర్ణకుమార్

**హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త**

ప్రతినిత్యం కోర్టు కేసులతో బిజీగా ఉండే న్యాయవాదులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్షయంగా ఉండకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా డిస్టిక్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కర్ణకుమార్ పేర్కొన్నారు. బ్లెయిన్ ఈగల్స్ అవేర్ హాస్పిటల్ ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అడ్వకేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి చెకప్, రాండం బ్లడ్ షుగర్, ఎస్పి 02, పల్స్ రేట్, ఈసిజి 2ఏ ఎకో, తదితర విభాగాలలో ఫిజీషియన్, కార్డియాలజిస్ట్‌లు న్యాయవాదులు, న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది పోలీసులు, కాక్షిదరులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రతాప రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్, ఉపాధ్యక్షులు గాల్ రెడ్డి, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**చార్మినార్ జూన్ 27, ప్రభాతవార్త :**

పాతబస్తీ పురాణ పూల్ లో జరగనున్న ఆషా డీ త్రీ రాత్రి ఏ కాదశి మహోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ మాజీ మంత్రి బిఆర్ఎస్ శాసన సభ్యులు హరీష్ రావుకు బిఆర్ ఎస్ నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమం లో బిఆర్ఎస్‌నాయకులు శ్రీకాంత్.పవన్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, జూన్ 27, ప్రభాతవార్త**

11కేవీ ఎస్ఎంఎస్, నిజాంపేట్, ఎస్ఎల్జి, అపర్ణ, కోకో కోలా ఫీడర్‌లలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇందిరా నగర్, బాచుపల్లి బ్పి, కాకతీయ కాలనీ, కెకెఎం కాలనీ, బొల్లారం పారిశ్రామిక ప్రాంతం, కోకో కోలా పారిశ్రామిక ప్రాంతం, కెన్నెడీ స్కూల్ రోడ్, సాయి అనురాగ్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో కోరారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ప్రవల్లిక నియామకం



ప్రవల్లికకు నియామకపత్రాన్ని అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

**సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** గాంధీ ప్రతిష్టాన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బొమ్మ ప్రవల్లిక నియమితులైనారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఛైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ప్రతిష్టాన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలికి ప్రపంచ వ్యాప్తంగా 50 లక్షలకుపైగా అభిమాన సంఘాలు ఉన్నాయని, దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. గాంధీ దేశానికి చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. గాంధీ ఆనాడే మహిళలకు పెద్ద పిట వేశారని, మహిళలకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గాంధీజీ కన్నకలలు ప్రచారం చేయడం గాంధీ వాదాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

## డ్రగ్స్ విషయంలో మౌనం వీడినప్పుడే నిజమైన మార్పు

**సైఫాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురు, శుక్రవారాల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో 'సైలెంట్ నో మోర్' ప్రచార కార్యక్రమాన్ని టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ రేఖ ఒస్వాల్ చేపట్టారు. బషీర్‌బాగ్, లిబర్టి, నారాయణగూడ, కోఠి తదితర ప్రాంతాలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారిన పడిన వారు తమ సమస్యలను బయటపెట్టి సహాయం కోరి కోలుకునే దిశగా మొదటి అడుగువేయాలని పిలుపునిచ్చారు. మంచి కోసం శ్రమతో పనిచేయాలని తమ కంపెనీ నినాదంతో టెంపెస్ట్ ఉద్యోగులు హైదరాబాద్‌తోపాటు పుణే, బెంగుళూరు, ముంబాయి నగర వీధుల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ప్రచారం చేస్తున్నారని ఆమె చెప్పారు. డ్రగ్స్ సమస్య గురించి మాట్లాడి, మెరుగైన జీవితాన్ని ఎంచుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మనం మౌనం వీడినప్పుడే నిజమైన మార్పు ప్రారంభమవుతుందని సంస్థ ప్రతినిధులు చెప్పారు. మాదక ద్రవ్యవ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నవారికి తమ సంస్థ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు.

# మద్యంమత్తులో వ్యక్తిపై దాడి

**వనస్థలిపురం జూన్, 27, ప్రభాతవార్త :**

మద్యం మత్తు లో ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ సాయి నగర్ కాలనీ కి చెందిన పోలవరపు తాండవ కృష్ణ,(41) తన స్నేహితులతో కలిసి సామనగర్ లోని జివిఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద 26వ తేదీ గురువారం అర్ధరాత్రి మాట్లాడుకుంటున్నారు, ప్రక్కనే గల సాయి యువ బార్ మూసివేసాడు తర్వాత అందులో నుండి బయటకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి తాండవ కృష్ణ తో గొడవ పడ్డాడు. మద్యం మత్తులో ప్రక్కనే ఉన్న కారులో నుండి కూరగాయలు కోసే కత్తి తీసుకుని వచ్చి తాండవ కృష్ణ కడుపులో పొడిచి పరారయ్యాడు. తీవ్ర గాయమైన అతన్ని యశోద హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, జూన్ 27, ప్రభాతవార్త**

11కేవీ ఎస్ఎంఎస్, నిజాంపేట్, ఎస్ఎల్జి, అపర్ణ, కోకో కోలా ఫీడర్‌లలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇందిరా నగర్, బాచుపల్లి బ్పి, కాకతీయ కాలనీ, కెకెఎం కాలనీ, బొల్లారం పారిశ్రామిక ప్రాంతం, కోకో కోలా పారిశ్రామిక ప్రాంతం, కెన్నెడీ స్కూల్ రోడ్, సాయి అనురాగ్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని బాచుపల్లి ఏఈ కోరారు.

**NOTICE**

**IN THE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE : M.M. DISRICT: AT:: MEDCHAL**

**O.S. No. 87 OF 2020**

Between:

**B. Nathaniel Sandeep** ...Plaintiff

And

**I. Vishnu Vardhan Reddy and others** ...Defendants

To

**1. Sri. I. Vishnu Vardhan Reddy,** S/o. Sri. Ramchandra Reddy, Aged about 44 years, Occ: Business, R/o: H.No.11-142, N.G.O.'s Colony, Siddipet, Medak District. ...**Defendant No.1**

Please take notice that, the Plaintiff by name B.Nathaniel Sandeep filed the above suit against the defendants seeking relief "to declare the registered sale deed bearing Document No.4355/2017 Dated 07-04-2017 at SRO, Uppal as null and void and not binding on him, in respect of semi- finished House of Ground + 1 Floor in plot bearing No.3 to an extent of 166.66 Sy.Yards or 139.32 Sq.Mtrs., in Sy.No.1140, 1182 and 1183, situated at Village & Grampanchayat Shamirpet, Shamirpet Mandal Sub-District Shamirpet, the then R.R.District now M.M.District, which is bounded by North: Plot No.4, South: Plot No.2, East: 25'0 Wide Road, West: Neighbour's land, and also for perpetual injunction restraining the defendants from interfering in to the said property. That the suit is posted to **07-08-2025** for appearance of Defendants, and the defendant No.1 above mentioned specifically is directed to appear by either personal or through his advocate/s on to 07-08-2025 at 10.30 A.M. in the above suit before the HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE: M.M. DISRICT: AT: MEDCHAL, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)

**Sri Patlolla Sudarshan Reddy,**
**Advocates & Associates,**
O/o: Flat No.301, Devi Mid-Town, 3rd Floor, Hydershakote.

## సంగారెడ్డిలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



సంగారెడ్డిలో నిర్వహించిన జగన్నాథ్ రథయాత్ర

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 27, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లాకేంద్రంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగన్నాథ్ రథయాత్ర ఊరేగింపు కన్నులపండుగగా కొనసాగింది. సంగారెడ్డి పట్టణం లోని నటరాజ్ థియేటర్ నుంచి ఊరేగింపు ప్రారంభం అయ్యింది. పూరి జగన్నాథుని రథయాత్రను అందంగా అలంకరించి, భక్తిపాటలతో నృత్యాలు చేస్తూ కోలాటం ఆడుతూ ఆనందోత్సవాల నడుమ రథయాత్ర కొనసా గింది. రథయాత్రలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్.వెంకటే శ్వర్లు, కార్యదర్శి నర్సింలు, నాగరాజ్‌గౌడ్, లాడే మల్లేశం, విష్ణు, చక్రపాణి తదితరులు ఉన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి కృషి



నూతన బోరు మోటార్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**శివ్వంపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన శివ్వంపేటలోని 12 వ వార్డులో గత కొన్ని రోజులుగా నీటి సమస్య కు ఇబ్బందులు పడుతున్నారని మాజీ వార్డు సభ్యులు ఇసుగారి శ్రీనివాస్ సొంత నిధులతో 20 వేల రూపాయల నూతన బోరు మోటార్ అందజేశారు. ఈ సందర్భంగా నూతన బోరు మోటార్ అందించిన ఇసు గారి శ్రీనివాస్ కు వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, వారాల గణేష్, దావూద్, కాంగ్రెస్ యువ నాయకులు ఇసు గారి అరుణ్, వజ్ర శ్రీను, ఇసుగారి భూమేష్, బిక్షపతి, వెంకటేష్, మధు, కమలయ్య గారి వెంకటేశం, ఈసారపు శీను, అంజనేయులు, సోను, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య విద్వేషాలు పెంచడం సరికాదు
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



జెండా ఆవిష్కరిస్తున్న చుక్క రాములు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 27, ప్రభాతవార్త:**
కార్పొరేట్, మతోన్మాద శక్తుల అభివృద్ధే బిజెపి ధ్యేయమని, సంక్షేమం మరిచి ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచడం సరికాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో సిపిఎం సంగారెడ్డి, మెదక్‌జిల్లా నాయకత్వస్థాయి శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈసందర్భంగా జెండావిష్కారం చేసి చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వర్గాలకు వ్యతరేకంగా చట్టాలను రూపొందిస్తూ, కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూరేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మానిక్, రాజయ్య, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, రేవంత్, నాగేశ్వర్ రావు, మహిపాల్, యాదగిరి, విద్యాసాగర్, కృష్ణ, నాయకులు అశోక్, నాగభూషణం, పాండురంగారెడ్డి, బాగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలలో మెరిడియన్ విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూన్ 27, ప్రభాతవార్త:**
సిద్ధిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో మెరిడియన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. హరిసా కౌరిన్ లాంగ్ జంప్‌లో అండర్-14 విభాగంలో బంగారు పతకం సాధించారు. షాద్మాన్ పరుగు పందెంలో అండర్-14 విభాగంలో బ్రోంజ్ మెడల్ సాధించారు. ఆద్య పరుగు పందెంలో బ్రోంజ్ మెడల్ సాధించారు. హర్షిత్‌రెడ్డి బ్రోంజ్ మెడల్ అండర్-10 విభాగంలో స్టాండింగ్ బ్రాండ్ జంప్ సాధించారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం రాజవెంకటరెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దినేష్, రాజేందర్‌రెడ్డి, సౌజన్య తదితరులు అభినందించారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శికి ఘనసన్మానం



పిసిసి ప్రధాన కార్యదర్శి సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 27, ప్రభాతవార్త:**
తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సంగారెడ్డి పట్టణానికి చెందిన తోపాజీ అనంత కిషన్‌కు ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు కొంపల్లి విద్యాసాగర్, నామ భాస్కర్, కార్యదర్శి ఆమెటి భాస్కర్ కోశాధికారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదంశెట్టి పూర్ణచంద్రశేఖర్ వర్తక సంఘ అధ్యక్షులు మిరియాల పాండురంగం సెక్రటరీ అక్షి ంతల మధు, అనుముల సంతోష్, వాసవి క్లబ్ గవర్నర్ ఏకుల ప్రదీప్, జూలకంటి బుచ్చిలింగం, మల్లేశం, లక్ష్మణ్, ఎల్లింతల ప్రకాశం, యాదగిరి పుల్లూరి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఆమెటి నాగరాణి, వాసవి క్లబ్ అధ్యక్షురాలు మాల అనురాధ, నామ పద్మ, హేమలత, జి.తేజ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యు సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
-జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్



తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్

**నర్సాపూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
భూసమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూసదస్సులో రైతుల ఇచ్చిన భూసమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించిన భూసమస్యల పరిష్కారానికి గాను రైతులు ఇచ్చిన దరఖాస్తులను వేరువేరుగా చేసి వాటికి సంబంధించిన సమస్యలను పరిష్కారం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆగస్టు 14వ తేదీ వరకు రైతులు ఇచ్చిన దరఖాస్తులను అన్నింటిని పరిష్కారం చేస్తామని ఆయన వెల్లడించారు. అంతేగాక కొన్ని దరఖాస్తుల్లో గ్రామాల్లో విచారణ నిమిత్తం రెవెన్యూ అధికారులు వెళ్లి గ్రామస్థుల ఆధ్వర్యంలో విచారణచేసి ఆదరఖాస్తుకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తారని అడిషనల్ కలెక్టర్ నాగేష్ తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతుల భూసమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. ఈమేరకు రైతులు అధికారులకు సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్‌తోపాటు ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, మండల తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మహేష్, ఆర్ఐలు ఫైజల్, సిద్ధిరాం రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం
-ఆరు నెలల్లో గృహాల నిర్మాణం పూర్తిచేయాలి
-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోస్తున్న తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, జూన్ 27, ప్రభాతవార్త:**
అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2,13 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి 3వేల ఇండ్లు మంజూరు కాగా ఇప్పటికే అర్హులైన 2928 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. మరిన్ని ఇండ్లు మంజూరుకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రజా పాలనతో ప్రభుత్వ పథకాలు పేదల చెంతకు చేర్చుతుండగా వారిలో ఆనందం చూస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లోనే 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసినఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. గ్రామీణ పేదల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో లక్షా86వేల గృహాలకు 200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుండగా లక్షా 79వేల గృహాలకు 500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు గుర్తుచేశారు. సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్దిదారులు రుణపడి ఉండాలని, ఆరునెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తిచేసి పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ మాజీ అధ్యక్షుడు సమీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కొన మైన కన్నాయాదవ్, లక్కి భాస్కర్, దయ్యాల యాదగిరి, నక్క రేగొండ, మన్నె అరుణ్‌కుమార్, గుంటుకు శ్రీనివాస్, క్యాసారంబాబా పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**సంగారెడ్డి టౌన్, జూన్ 27, ప్రభాతవార్త:**
నిరుద్యోగ యువతకు హోమ్ కేర్‌లో నర్సింగ్ అసిస్టెంట్లుగా ఉచిత శిక్షణ, ఉపాధా అవకాశాలలను కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం కేర్ విద్యా అకాడమిల ఆధ్వర్యంలో మెడ్‌వాన్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడ్‌వాన్ కో-ఆర్డినేటర్‌లు సమీర్, స్వప్న, అబ్దుల్ అఫీజ్, ఆమదయలు మాట్లాడుతూ 8వ తరగతి ఉత్తీర్ణులైనా ఫెయిల్ అయిన వారు ఇటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసినవారు లేదా మధ్యలో ఆపేసినవారు అర్హులన్నారు. ప్రతి నెల 30వమందికి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతకు లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి శిక్షణకొరకు ఎంపిక చేస్తున్నామన్నారు. వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, సేవలు అందించడంలో యువతకు సాధికారత కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. 3 నెలల పాటు కొనసాగుతుందన్నారు. మొదటినెల తరగతిగది శిక్షణ, రెండు, మూడు నెలల్లో ఆన్ జాబ్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల శిక్షణ కాలంలో నెలకు 10వేలరూపాయల స్టయిఫండ్ అందచేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు గల వారు అర్హులన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత నెలకు 17వేల రూపాయల వేతనం అందుకుంటారని, ఉచిత వసతి గృహం అందుబాటులో ఉంటుందన్నారు. లైఫ్ సర్కిల్ ప్రతినిధి మధుకర్ మాట్లాడుతూ సామాజిక ప్రభావం, పని ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలను సమన్వయం చేస్తుందన్నారు. సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ సెర్ప్ మద్దతు ఇస్తుందన్నారు. ఎంపిక చేసిన 30 మందిని చందానగర్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించామన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపల్‌గా శశిధర్



ఉత్తమ ప్రిన్సిపల్‌గా అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపల్ శశిధర్

**చిన్నశంకరంపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపల్‌గా చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎంపికైనట్లు కళాశాల అధ్యాపక బృందం తెలిపింది. శుక్రవారం భాగ్యనగరంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఇంటర్మీడియేట్ విద్యామండలి కార్యదర్శి కృష్ణఆదిత్య చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపల్‌గా అవార్డు అందుకున్నారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు శశిధర్‌కు అభినందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుంది
-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటీ నర్సింలు




మాట్లాడుతున్న కార్యవర్గ సభ్యులు ఈటీ నర్సింలు తదితరులు

**నర్సాపూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటీ నర్సింలు అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా సిపిఐ పార్టీ 25వ మహాసభలను నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా నర్సింలు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తుందని, నక్సలైట్లపై జరుగుతున్న హత్యాకాండను ప్రభుత్వం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద పవన్ మాట్లాడుతూ చిలుముల విఠల్‌రెడ్డి ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎన్నోభూములు పంచారని గుర్తుచేశారు. సిపిఐపార్టీని మెదక్‌జిల్లాలో బలోపేతంచేసేందుకు కార్యకర్తలుసైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ప్రకాష్‌రావు, దయానందరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్, నాయకులు రాజాగౌడ్, నందం, సత్యనారాయణ పాల్గొన్నారు.

**నూతన సిపిఐ పార్టీ జిల్లా కమిటీ ఏర్పాటు..**
నర్సాపూర్‌లో నిర్వహించిన సిపిఐ పార్టీ జిల్లా 25 వ మహాసభల్లో భాగంగా జిల్లా సిపిఐ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈమేరకు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా మళ్ళీ టిఎం ఖాలేక్‌ను నియమించగా సహాయ కార్యదర్శులుగా చిప్పల్‌తుర్తి రమేశ్‌గౌడ్, రామాయంపేట ఖదీర్‌లను ఎన్నుకున్నారు. వీరితో పాటు 14 మంది జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికోవడం జరిగింది.

## అందోలులో బాలమేళా

**జోగిపేట, జూన్27, ప్రభాతవార్త:**
అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్, ఉమెన్స్ డెవలప్‌మెంట్, ఛైల్డ్‌వెల్ఫేర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అందోలులో బాలమేళా నిర్వహించారు. శుక్రవారం అందోలు లోని రంగనాథస్వామి ఆలయం ఆవరణలో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో ప్రీస్కూల్‌కేంద్రాల్లో ఏవిధమైన కార్యక్రమాలద్వారా పిల్లలకు చదువు పట్ల ఆసక్తికనబరిచేలా చేస్తారో వాటిని ప్రదర్శించారు. కార్యక్రమంలో సిడిపివో ప్రియాంక, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో అధిక లాభాలు పొందాలి
-జిల్లా వ్యవసాయాధికారి అనిల్‌కుమార్



ములుగు రైతువేదికలో రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త

**ములుగు, జూన్ 27, ప్రభాతవార్త:**
వ్యవసాయంలో రైతులు ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక లాభాలు పొందాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన ములుగు రైతువేదికలో సెంటర్‌ఆఫ్‌ఎక్సలెన్స్ జీడిమెట్ల ఆధ్వర్యంలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ములుగు మండలంలో 1650ఎకరాల్లో కూరగాయలసాగు జరుగుతుందని, రైతులు ఎక్కువ మొత్తంలో పురుగు మందులను వాడుతున్నారని, దీనివల్ల కలుషితమైన కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. రైతులు ఉద్యానశాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు, సూచనలను పాటించి నాణ్యమైన కూరగాయలను పండించాలని కోరారు. ఉద్యానశాఖ ద్వారా అందించే బిందుసేద్య పరికరాలు, కూరగాయల నారు, రక్షిత సేద్యం పందిర్లు తదితర రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యాన విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త ఎస్.మల్లేష్ మాట్లాడుతూ కూరగాయల పంటలలో వచ్చే పురుగులు, వ్యాధుల నిర్వహణపై రైతులకు వివరించగా నేట ఫిమ్ ఆగ్రోనామిస్ట్ సుబ్బారావు మాట్లాడుతూ ఫెర్టిగేషన్ నిర్వహణ, బిందుసేద్య పరికరాలు వాడుట పద్ధతులను వివరించారు. ఉద్యానశాఖ అధికారి డి. రమేష్ మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా అమలవుతున్న సబ్సిడీలను వివరించడంతోపాటు ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో కోరమాండల్ ఎటిఎం శాంతం, సీనియర్ మేనేజర్ ప్రసాద్, మండల వ్యవసాయాధికారిణి ప్రగతి, జీడిమెట్ల హార్టికల్చర్ అధికారి జలంధర్, మండల వ్యవసాయ విస్తరణాధికారి పృథ్వీరాజ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## టిపిసిసి న్యాయ సమాచార హక్కుల విభాగ కన్వీనర్‌ను కలిసిన గుండ మోహన్‌రెడ్డి



ఎన్.శ్రీధర్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న గుండం మోహన్‌రెడ్డి

**నర్సాపూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
టిపిసిసి న్యాయ సమాచార హక్కుల విభాగం కన్వీనర్‌గా నూతనంగా నియామకమైన సీనియర్ న్యాయవాది ఎన్.శ్రీధర్‌రావును శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలూవాతో సత్కరించా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు విశ్రాంత ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కారం కోసం టిపిసిసి అధ్యక్షుల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి సంబంధిత మంత్రులకు విశ్రాంత ఉద్యోగుల సమస్యలను చేరవేసి పరిష్కారానికి కృషి చేయాలని న్యాయవాది ఎన్ శ్రీధర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టిపిసిసి న్యాయసమాచార హక్కుల విభాగం కన్వీనర్ ఎన్ శ్రీధర్‌రావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల అన్ని రకాల సమస్యల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రాజిరెడ్డి, ఎం.రఘునాథ్, పి.వినోద్‌కుమార్, బాలచందర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండలంలోని పిల్లుట్ల, కొంతన్‌పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి భూమి పూజచేశారు. ఈసందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకే కృషి చేస్తున్నారని గత ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి చేయకుండానే మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి పేదవారికి లబ్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, పిఎస్ఎస్‌వై చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్‌గుప్తా, మాజీసర్పంచ్ లావణ్యమాధవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, యువ నాయకులు బుర్ర మురళిగౌడ్, వారాల గణేష్, ఇసుగారి అరుణ్, గొల్ల బిక్షపతి, బబ్బురి మల్లేష్, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూల్‌లలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి
-సిపిఐ డిమాండ్




ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 27, ప్రభాతవార్త:**
విద్యాహక్కు చట్టాన్ని అమలుచేయాలని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో అక్రమ వసూళ్లను అరికట్టాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యం కల్పించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఐ నాయకులు డిఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ.రెహమాన్, జిల్లానాయకులు చింతా గంగయ్య సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లాలో విద్యాహక్కు చట్టం అమలుచేయకపోవడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశి, తిరుమలేష్, నరసింహులు, వెంకట్, ఎండి షఫీ శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
-రైతులు యాంత్రీకరణ ద్వారా సాగుచేస్తే కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చు
-నత్నాయపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శోభారాణి

**నర్సాపూర్ జూన్ 27, ప్రభాతవార్త:**
రైతులు వ్యవసాయ సాగులో యాంత్రికరణ ద్వారా సాగుచేస్తే కూలీల ఖర్చు తగ్గుతుందని నత్నాయపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శోభారాణి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలో బేగరి యాదయ్య పొలంలో డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా వరి విత్తనం వేయడం జరిగింది. ఈసందర్భంగా నత్నాయపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శోభారాణి మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అన్నారు. ఈమేరకు రైతులందరు యంత్రాలతో వ్యవసాయం చేస్తూ కూలీల ఖర్చు తగ్గించుకునే పద్ధతులను అవలంబించి అధిక లాభాలను పొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు. అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లోపించిన పారిశుధ్యం-పట్టించుకోని అధికారులు



అంబాజీపేటలో చెత్తాచెదారం పేరుకుపోయిన దృశ్యం

**చిన్నశంకరంపేట, జూన్ 27, ప్రభాతవార్త:**
గ్రామంలో పారిశుధ్యం లోపించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల వర్షాలు కురవడంతో వాతావరణంలో మార్పులు సంభవించి గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధి అంబాజీపేటలో పంచాయతీ సిబ్బంది చెత్తను సేకరించకపోవడంతో ఇష్టానుసారంగా తగులబెడుతున్నారు. ఫలితంగా పొగ, దుర్వాసన రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెదక్-చేగుంట ప్రధాన రహదారి పక్కన వేసి నిప్పు పెడుతున్నారు. ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గ్రామాధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మహంకాళి ఆలయంలో వారాహి నవరాత్రి పూజలు

**గజ్వేల్ టౌన్, జూన్ 27, ప్రభాతవార్త:**
గజ్వేల్‌లోని పురాతన మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మహంకాళి అమ్మవారికి, వారాహి మాతకు విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా పురోహితుడు చాడ నంద బాలశర్మ మాట్లాడుతూ నవరాత్రులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారాహి మాతను పూజిస్తే సకల దోషాలు తొలగిపోతాయని తెలిపారు. గజ్వేల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో కొలువైన వారాహిమాతను భక్తులు దర్శించుకొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందాలన్నారు.

## మల్లికార్జునస్వామి సన్నిధిలో టెండర్లు



టెండర్లు నిర్వహిస్తున్న ఈవో తదితరులు

**కొమురవెల్లి, జూన్ 27, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో శుక్రవారం ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో వివిధ దుకాణాలకు టెండర్లు నిర్వహించారు. కొబ్బరికాయలు, రాతీగీరల వద్ద షాప్-3, షాప్ నంబరు -20, ప్రసాదాల తయారీ, మొక్కుబడి టికెట్స్ ఇతర బుక్స్ ప్రింటింగ్‌లకు టెండర్లు నిర్వహించగా పలువురు వేలంపాటలో పాల్గొని దుకాణాలను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ సురేందర్, శ్రీరాములు, ధర్మకర్తలు, ఆలయసిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం

**-అతిక్రమిస్తే రెండేళ్ల జైలు ఖాయం**



మనూర్‌లో పొగాకు నిషేధంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

**మనూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమించి ధూమపానం చేస్తే రెండేళ్ల జైలుశిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన మనూర్‌లో పొగాకు నియంత్రణ ర్యాలీ నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. గ్రామంలోని మంజీర గ్రామీణ బ్యాంకుకు విచ్చేసిన ప్రజలకు సూపర్‌వైజర్ విష్ణు వర్ధన్‌రెడ్డి పొగాకుకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. గ్రామంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో 18సంవత్సరాల లోపు యువకులకు పొగాకు వస్తువులు అమ్ముతున్న దుకాణం నిర్వాహకులకు 2003 సెక్షన్ 6బి అనుసరించి జరిమానా విధించినట్లు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. 18సంవత్సరాల లోపువారికి పొగాకు వస్తువులు విక్రయించ వద్దని హెచ్చరించారు. విద్యాలయాలకు 100మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తులు అమ్మడం నిషేధమని స్పష్టంచేశారు.

## భూములు తీసుకున్నారు-ప్లాట్‌ల పొజిషన్ చూపండి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న రైతులు

**కంది, జూన్ 27, ప్రభాతవార్త:**
ఎకరా భూమికి 6వందల గజాల ప్లాట్‌లను అందిస్తామని తమ నుంచి భూములు తీసుకుని సంవత్సరాలు గడుస్తున్నందున తమకు వెంటనే ప్లాట్‌ల పొజిషన్ చూపాలని డిమాండ్‌చేస్తూ రైతుల తహసీల్దార్‌కు శుక్ర వారం వినతిపత్రం అందచేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన కంది గ్రామానికి చెందిన దళిత రైతుల నుంచి 3సంవత్సరాల క్రితం హెచ్‌ఎండిఎ అధికారులు లేఅవుట్‌లు వేస్తున్నట్లు ప్రకటించి తమనుంచి సర్వేనంబర్ 656లోని పట్టాభూములను తీసుకున్నారన్నారు. ఎకరాభూమికి 600గజాల ప్లాట్‌లను అందచేస్తామని ప్రకటించి అధికారులు తమనుంచి భూమిని తీసుకున్నారన్నారు. 3సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు తమకు ప్లాట్‌ల పొజిషన్ చూపడం లేదని, సంబంధిత అధికారులు స్పందించి తమకు ప్లాట్‌ల పొజిషన్ చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి: హరికృష్ణ**


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూన్ 27, ప్రభాతవార్త:**
గూడులేని అర్హులైన ప్రతి నిరుపేదకు రాష్ట్ర సర్కారు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేటరూరల్ మండలం ఇర్కోడు, తోర్నాల, రాంపూర్ గ్రామాలలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ది దారులతో కలిసి ఇళ్లనిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమన్నారు. అలాగే సిద్దిపేటఅర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు.

**వందమంది లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..**
పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు కృతనిశ్చయంతో పనిచేస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 100మంది లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీచేసి మాట్లాడారు. సిఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదన్నారు. ఆయాకార్యక్రమాలలో పార్టీనాయకులు పూజల గోపి కృష్ణ, లక్ష్మి, కలీం, యాదగిరి, వాహబ్, అజ్మత్, సంతోష, సాంబమూర్తి, రాకేష్‌యాదవ్, అంజిరెడ్డి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు కళ్ళ లాంటివి

**-బనకచర్లపై బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదు**
**-టిడిపి మెదక్ పార్లమెంటు అధ్యక్షులు: రమేష్**

**సిద్దిపేట అర్బన్, జూన్ 27, ప్రభాతవార్త:**
తెలుగు దేశం పార్టీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు కళ్ళ లాంటివని మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఇల్లందుల రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులు పెరుడి వెంకట్‌రెడ్డి, పాశికంటి సత్యం, పెర్క కిషన్, గుడుమల్ల సత్తయ్య, వేణు,రాములు, గౌస్‌తో కలిసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి సిఎం నారా చంద్ర బాబునాయుడికి తెలంగాణకు అన్యాయం చేయాలనే ఆలోచన ఏమాత్రం ఉండదన్నారు. చంద్రబాబునాయుడు అన్ని వేళలా రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని కోరుకుంటాడని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బాబు ఐటిని అభివృద్ధి చేస్తే నేడు తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఖాళీ కావడం ఎంత నిజమో టిడిపి బలోపేతం కావడం అంతే నిజమన్నారు. బనకచర్లపై బిఆర్‌ఎస్ అర్థంపర్థం లేకుండా విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదని మండిపడ్డారు. బనకచర్లపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. బనకచర్లపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన మాటల్లో ఏమాత్రం అర్థం లేదన్నారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న 3 వేల టిఎంసి నీటి వినియోగంపై అప్పుడు చేసుకున్న ఒప్పందాన్ని బాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. కెసిఆర్ టిడిపిలోనే రాజకీయం నేర్చుకున్నాడన్న విషయాన్ని కవిత మర్చిపోవద్దన్నారు. కాళేశ్వరం అవినీతి, ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ పెడదామన్న సిఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను బిఆర్‌ఎస్ స్వీకరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్‌ఎస్ హయాంలో జరిగిన అవినీతిని ఎండగడతామన్నారు. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ నాయకులు టిడిపిని విమర్శించడం మానుకోవాలన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మెదక్ టిడిపి పార్లమెంట్

## బాక్స్ డ్రైన్ నిర్మాణానికి స్థల పరిశీలన


బాక్స్ డ్రైన్ నిర్మాణానికి స్థలం పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 27, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీ వద్ద చెరువు తూము నుంచి నక్కవాగు నీరు బయటకు పారేలా బాక్స్ డ్రైన్ నిర్మాణానికై శుక్రవారం కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ప్రాజెక్టు విభాగ డిఈ అన్వేష్‌రెడ్డి, ఏఈ శ్రీధర్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఈఈ సురేష్, ఏఈ దివ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్‌కు పూలమొక్క అందజేత


షానవాజ్ ఖాసీంకు పూల మొక్కను అందిస్తున్న సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు విచ్చేసిన డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్, ఎన్‌ఫోర్సుమెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ (డిజిపి) షానవాజ్ ఖాసీంకు సిపి డాక్టర్ అనురాధ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## మాదకద్రవ్యాలతో నష్టాలపై అవగాహన సదస్సు

**-ఎస్సై భరత్‌భూషణ్**

**గుమ్మడిదల, జూన్ 27, ప్రభాతవార్త:**
నిషేధిత మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం గుమ్మడిదల శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ ఉన్నతపాఠశాలలో గుమ్మడిదల సబ్ ఇన్స్పెక్టర్ జి.భరత్‌భూషణ్ ఆధ్వర్యంలో నిషేధిత మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై భరత్‌భూషణ్ విద్యార్థులతో మాట్లాడుతూ... సమాజం మారాలంటే మార్పు ఇంటినుండే మొదలవ్వాలని, మత్తుకు బానిసలు కాకుండా చేయడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకబృందం విద్యార్థులు, పోలీసుబృందం పాల్గొన్నారు.

## నేడు శివారువెంకటాపూర్‌లో విద్యుత్ అంతరాయం

**మర్కుక్, జూన్ 27, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతుల కారణంగా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శివారువెంకటాపూర్ గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్‌శాఖ ఏఈ సుధీర్ తెలిపారు. గ్రామ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


మంజూరుపత్రాలు పంపిణీచేస్తున్న డిసిసి ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

**సిర్గాపూర్, జూన్ 27, ప్రభాతవార్త:**
దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని డిసిసి ప్రధానకార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచనల మేరకు శుక్రవారం మండల పరిధిలోని చమలపాడ్ గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి చంద్రశేఖర్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇళ్లనిర్మాణానికి శ్రీకారంచుట్టారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్దిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని, సకాలంలో బిల్లులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయినట్లు, మరో 1000 వేయి ఇళ్లు మంజూరు కానున్నాయన్నారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్‌చారి, కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, జ్ఞానోభారావు పాటిల్, సూభాష్, నాగ్‌శెట్టి, నర్సింగ్‌రావు, వెంకటన్న, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారికీ ఇందిరమ్మ ఇల్లు

**-గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్**


ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల జూన్ 27, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రం పరిధిలో మున్సిపల్ కమిషనర్ దశరథ్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పేదవారికి సొంతింటి కల సహకారం నెరవేరాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మండలంలో ప్రతి ఒక్కరికి పలు దఫాలుగా విడుదల చేసి ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవారికి సొంత గృహాన్ని నిర్మాణం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని తెలియజేశారు. ఎవరు కూడా ఎలాంటి సందేహాలు చెందకుండా రాబోవు రోజుల్లో విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభాకర్, సంగీత, నాయకులు తుడుం శ్రీనివాస్, పడమటి మహిపాల్‌రెడ్డి, రాము, కిరణ్‌కుమార్‌రెడ్డి, మద్దెటి మల్లేష్, బాలరాజ్, బుడగ జంగం అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


## నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మర్కుక్, జూన్ 27 (ప్రభాతవార్త):**
మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో నైట్ వాచ్‌ఉమెన్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకటరాములు, కెజిబివి ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మిలు తెలిపారు. ఈపోస్టుకు పదవతరగతి ఉత్తీర్ణులైన స్థానికమహిళలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈపోస్టును త్రీమాన్ కమిటీ ఆధ్వర్యంలో నియమించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు ఈనెల 30వ తేదీవరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని భాగ్యలక్ష్మి సూచించారు.

# గుమ్మడిదలలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయండి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకుల ఆంజనేయులు**

**గుమ్మడిదల, జూన్ 27, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం మున్సిపాలిటీలో పరిధిలో మొత్తం 22వార్డులు 8గ్రామ పంచాయతీల సముదాయంతో 25వేల జనాభా కలిగిన గుమ్మడిదల మండలం ఏర్పాటై దాదాపు 14సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ మున్సిపాలిటీ ఆధార్ సెంటర్ లేకపోవడం వలన ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. గతంలో తూతూమంత్రంగా ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి కొద్దిరోజులు తెరుచుకొని శాశ్వతంగా మూసివేశారు. ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలుగా ఆధార్ సెంటర్ లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని శుక్రవారం ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ పరమేశంకు స్థానిక నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు మాట్లాడుతూ గుమ్మడిదల అంటేనే రైతులకు సంబంధించినప్రాంతంగా పేరుగాంచింది. ఆధార్ కార్డులో చిన్న చిన్న మార్పుల కోసం గుమ్మడిదల మండల ప్రజలు పక్క మండలమైన జిన్నారం అదేవిధంగా హైదరాబాద్ దూరప్రాంతానికి పోయి మార్పులు చేర్పులు చేసుకోవాల్సి వస్తుంది. గుమ్మడిదల మండలంలోని మున్సిపాలిటీలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తే గుమ్మడిదల మండలంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో రైతులకు ప్రజలకు విధంగా గ్రామాల ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సాధ్యమైనంత త్వరలో గుమ్మడిదల మండలంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి గుమ్మడిదల మండల ప్రజల అవసరాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, కరుణాకర్, దాసారం సాయి, మురళి, మల్లేష్, అంజిగౌడ్, అశోక్ పాల్గొన్నారు.


ఆధార్ సెంటర్ ఏర్పాటు కోసం వినతిపత్రం ఇస్తున్న రైతు, నాయకుల దృశ్యం

## అధికారులకు ఆత్మీయ వీడ్కోలు


ఎంపిడివో సత్తయ్యకు ఆత్మీయవీడ్కోలు పలుకుతున్న ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు

**కంగ్టి, జూన్ 27, ప్రభాతవార్త:**
మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు నిర్వహించి కొండాపూర్ మండలానికి బదిలీపై వెళుతున్న సత్తయ్య, మండలం నుంచి బదిలీ అయిన కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్‌లకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలుసమావేశంనిర్వహించారు. మండలకేంద్రమైనకంగ్టిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ సత్తయ్య, ఆపరేటర్, అటెండర్‌లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ భాస్కర్, ఎంపిఓ శుభాష్, మాజీ ఎంపిపి అధ్యక్షులు పండరినాయక్, మహాదేవ రావుపాటిల్, దామ నాగన్న, మాజీ సర్పంచ్‌లు, యూత్ నాయకులు పర్శురామ్, లక్ష్మణ్, డేవిడ్, లొండే నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హెడ్‌కానిస్టేబుల్


వృద్ధురాలితో హెడ్ కానిస్టేబుల్ అలీ

**హుస్నాబాద్ రూరల్, జూన్ 27, ప్రభాతవార్త**
హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే అలీ మహ్మద్ శుక్రవారం మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం విధి నిర్వహణలో ఉన్న అలీకి భీమదేవరపల్లి మండలం కన్నారం గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు నిస్సహాయ స్థితిలో కనిపించగా దగ్గరకు వెళ్లి ఎవరమ్మా మీరు అని అడిగారు. అయితే తాను కన్నారం గ్రామానికి చెందిన మాచర్ల లచ్చవ్వ(80) అని తనకు ఇద్దరు కూతుళ్లు ఉండగా ఇద్దరికీ వివాహాలు చేశానని, దురదృష్టవశాత్తు ఇద్దరు కొడుకులు మరిణించారని ఏడుస్తూ తన సెల్‌ఫోన్‌లో సిమ్‌కార్డు పనిచేయడం లేదని ఎక్కడ తీసుకోవాలో తెలియక ఉదయంనుండి తిరుగుతూ తీవ్రంగా అలిసిపోయానని చెప్పడంతో చలించిపోయిన అలీ ఆమెను మొబైల్ షాప్‌కు తీసుకెళ్లి కావాల్సిన సిమ్‌కార్డు కొనివ్వడంతోపాటు బ్యాలన్స్ వేయించి తనను తిరిగి వారి గ్రామానికి పంపించారు. ఇందంతా గమనించిన స్థానికులు పోలీసుల తీరుపట్ల అభినందనలు తెలిపారు.

## పార్టీలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**బెజ్జంకి, జూన్ 27, ప్రభాతవార్త:**
పార్టీలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందని ఆపార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అక్కరవేణి పోచయ్య, గూడెల్లి శ్రీకాంత్, పులి సంతోష్, లింగాల శ్రీని వాస్, మధుసూధన్‌రెడ్డి, రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్**


భూమిపూజ చేస్తున్న మాజీసర్పంచ్ తిరుమల్‌రెడ్డి

**మర్కుక్, జూన్ 27, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన నిరుపేదలందరికి సిఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నారని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో స్థానిక కాంగ్రెస్‌నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు, గ్రామపంచాయతీ కార్యదర్శి మగ్గి కిషన్, లక్ష్మణ్, దేగల స్వామి, నాగరాజు, బాలరాజు, నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పస్తులుంటున్నాం-జీతాలు చెల్లించండి

**-ఎంపిఓకు పారిశుధ్య కార్మికుల వినతి**


ఎంపిఓకు వినతిపత్రం అందిస్తున్న పారిశుధ్య కార్మికులు

**నాగల్‌గిద్ద, జూన్ 27, ప్రభాతవార్త:**
నిత్యం ఉదయం అపరిశుభ్రంగా ఉన్న గ్రామ పరిసరాలను పరిశుభ్రం చేస్తూ అందరు ఆరోగ్యంగా ఉండేలా చేస్తున్న తాము జీతాలు అందక ఆర్థాకలితో అలమటిస్తున్నామని పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఎంపిఓకు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. మండల పరిధిలోని ముక్తాపూర్ పంచాయతీని పరిశీలించేందుకు వచ్చిన ఎంపిఓకు పంచాయతీ పారిశుధ్య కార్మికులు వినతిపత్రం అందచేసి మాట్లాడుతూ గత 3నెలలుగా జీతాలు అందడంలేదని, పేదలమైన తమకు వెంటనే బకాయి వేతనాలు అందించి నెల నెల జీతాలు అందేలా చూడాలని ఎంపిఓకు కార్మికులు డిమాండ్‌చేశారు.

## మానవసేవే మాధవసేవ

**-డిఎస్పి వెంకట్‌రెడ్డి**

**నారాయణఖేడ్, జూన్ 27, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ శ్రీసరస్వతి శిశుమందిర్ హైస్కూల్ నందు మినరల్ డ్రింకింగ్‌వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నారాయణఖేడ్ డిఎస్పి వెంకటరెడ్డి మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అని, సంస్కృతి సంప్రదాయాలతోకూడిన విద్యవల్లే సేవాకార్యక్రమాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈసందర్భంగా వాటర్‌ప్లాంట్ బహూకరించిన దాత జక్కుల యాదగిరిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఎలుగొడ్ల రామకృష్ణ కమిటీ సభ్యులు సాంబయ్య నారాయణ, దారం వీరేశలింగం, పాఠశాల కార్యదర్శి అర్థం చంద్రశేఖర్, పూర్వఆచార్యులు చంద్రశేఖర్‌ఆచార్య, శ్రీశైలం సభ్యులు శివరాజ్, మేకల జ్ఞానేశ్వర్, పూర్వవిద్యార్థులు బావుగి సంగమేశ్వర్, ఆచార్యులు మాతాజీలు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.